# ఉగాది సంబరాలు...
# రాతి దూలం లాగుడు పోటీలు.

**సంప్రదాయ కళ ను కాపాడుదాం... పోటీలలో పాల్గొని తిలకిద్దాం.**

**ఈనెల 20న....రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద పోటీలు....**

**టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్ పిలుపు.**

గోరంట్ల మార్చి 16 సీమ వార్త.





ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సాంప్రదాయ కలను కాపాడుకునే విధంగా ఈనెల 20న శుక్రవారం పట్టణంలోని గంగంపల్లి రోడ్డులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవసనం ఆవరణలో భారీ ఎత్తున రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నిమ్మల శ్రీధర్, టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తెలిపారు. సాంప్రదాయ కళ ను కొనసాగించాలన్న మంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగ అంటేనే ఒక హిందూ సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనమని నూతన సంవత్సరానికి నాంది అని అలాంటి నేపథ్యంలో ఈ ఎద్దుల పోటీల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనేవారు 500 రుసుము చెల్లించి ముందస్తుగా పేరు నమోదు చేసుకోవాలని పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ,30 వేలు, రెండవ బహుమతిగా రూ, 20 వేలు మూడవ బహుమతిగా రూ, 10 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ఏ రకమైన ఎద్దులైనా రావచ్చని మీరు ఆకులు తెలిపారు.


# సీమ వార్త

తెలుగు దినపత్రిక

**అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా**

పేజీలు : 4 | మంగళవారం 17 మార్చి 2026




# సమాజంలో....మహిళ పాత్ర
# విలువ కట్టలేనిది..!!

....మహిళా దినోత్సవ వేడుకల్లో గర్భిణీలకు శ్రీమంతం.

....ఆరోగ్యకరమైన తల్లి ఉంటేనే ఆరోగ్యకరమైన బిడ్డ

....మహిళల సాధికారతే దేశాభివృద్ధికి పునాది

....మహిళల కోసం కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల విస్తృత పథకాలు.

....క్యాన్సర్ చికిత్సకు రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

ధర్మవరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న.... మంత్రి సత్య కుమార్ యాదవ్.

పాల్గొన్న....జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.







# "కాషాయం" పై...
# ఏంటి ఈ "కసాయి" తనం..!!

**గోరంట్ల కూటమిలో ప్రోటోకాల్ కుమ్ములాట.**

**మల్లాపల్లి అన్నదాత సుఖీభవ ప్రోగ్రాం ను బహిష్కరించిన... గోరంట్ల బిజెపి నేతలు.**

**మోడీ పథకానికి మోడీ బొమ్మ వాడరా... సమావేశాల్లో సముచిత స్థానం ఉండదు, ఆఫీసులో గుర్తింపు ఉండదు.**

**గోరంట్ల తెలుగు తమ్ముళ్లపై మండిపడ్డ... మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ.**

గోరంట్ల మార్చి 16 సీమ వార్త.





ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ప్రధాన ఆయువు పట్టు ఐన భారతీయ జనతా పార్టీ నాయకులపై గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ సరైనది కాదని కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదని, కేంద్ర ప్రభుత్వ పథకం సంబంధించిన ఫ్లెక్సీ ల పై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ అసహనం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని

- మిగతా3లో

# బుల్లెట్ బండెక్కిన "రాజు "..!!

**డ్రగ్స్ అలవాటైతే....మీ జీవితం బానిసే..!!**

**.....డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలు... హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు.**

**ముఖ్య అతిథులుగా హాజరైన.. సినీ హీరో విష్ణు, నటి హేబ్బా పటేల్, కామెడీయన్ రఘు. ఇండియన్ మహిళ క్రికెట్ కెప్టెన్ దీపిక.**

**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**






మడకశిర మార్చి 16 సీమ వార్త

మడకశిర పట్టణం అమరాపురం బస్టాండ్ నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకం వల్ల జరిగే దుష్పరిణామాలు మరియు ద్విచక్ర వాహనంలో చోధకులు హెల్మెట్ తప్పకుండా వాడాలని హెల్మెట్ వాడకుండా ఉండడం వల్ల కలిగే ప్రాణ నష్టాల గురించి అవగాహన కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే

- మిగతా3లో

# రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు

**మడకశిర మార్చి 16 సీమ వార్త:** రైతుల సంక్షేమం , స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం సోమవారం నుండి 18 వరకు , మార్చి 23 నుండి 25 వరకు మండలంలోని అన్నీ గ్రామాలలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షాభావం వచ్చే అవకాశాలను పరిశీలిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (వర్షాలకు ముందే విత్తనాలు వేయడం) ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లో కూడా పంటలు విజయవంతంగా సాగు చేయడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా అనుసరించాల్సిన పద్ధతులను అధికారులు రైతులకు తెలియజేశారు.

అలాగే మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, జీవామృతం, కషాయాలు వంటి సహజ ఇన్‌పుట్స్ వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా రైతులకు ఫార్మర్ యాప్ గురించి కూడా వివరించారు. యాప్ ద్వారా పంటల వివరాలు నమోదు చేయడం, పంటలకు సంబంధించిన సలహాలు పొందడం, ప్రభుత్వ పథకాల సమాచారం తెలుసుకోవడం, వాతావరణ సమాచారం పొందడం వంటి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారు తిమ్మప్ప ,



రైతు సేవా కేంద్రం సిబ్బంది కదిరేపల్లి దివ్య జ్యోతి, ప్రకృతి సేద్య విభాగ సిబ్బంది రైతులు పాల్గొన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు

**సోమందేపల్లి మార్చి 16 సీమ వార్త :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళాలర్పించారు. పొట్టి శ్రీరాములు అమరహే అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించి అమరజీవిగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం చూపిన గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మార్చి 16న పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి అమరావతిలో ఆయనకు గౌరవంగా 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడం ద్వారా ఆయన త్యాగ నిరతికి తగిన గుర్తింపు ఇచ్చిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ డి వి.ఆంజనేయులు, ఎంపిడిఓ వెంకటలక్ష్మి,టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు సిద్ధలింగప్ప,చల్లాపల్లి రామకృష్ణ,పట్టణ అధ్యక్షులు వడ్డే



సూరి,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ, మద్దిలేటి, జనసేన నాగరాజు,స్టోర్ డీలర్ రమేష్,మురళి,శ్రీనివాస్ రెడ్డి,నరసింహ మూర్తి,శ్రీరాములు మరియు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వంటగ్యాస్ కోసం జనాల ఇక్కట్లు

- గృహ ఉపయోగాలకూ సిలిండర్లు కరువే
- లబోదిబోమంటున్న వ్యాపారస్తులు

**ఓబులదేవరచెరువు (మార్చ్17) సీమవార్త:** అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ వాతావరణ నేపథ్యంలో సరఫరా తగ్గిపోవడంతో గ్యాస్ కు డిమాండ్ తీవ్రంగా ఏర్పడింది.గృహ వినియోగదారుల కోసం గ్యాస్ డిమాండ్ రానివ్వమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రగల్బాలు పలుకుతున్నా సామాన్య జనాలకు మాత్రం గ్యాస్ ఇక్కట్లు తప్పడం లేదు.గత పది రోజుల నుండి గ్యాస్ డిమాండ్ ఉన్నా... ఓడి చెరువులోని గ్యాస్ ఏజెన్సీ వారు గృహ వినియోగదారులకు సక్రమంగానే సరఫరా చేశారు.అయితే గత మూడు రోజుల నుంచి గోదాములో గ్యాస్ స్టాక్ లేకపోవడంతో వారు కూడా బోర్డు తిప్పేశారు. రెండు రోజుల నుంచి నో స్టాక్ అని చెబుతుండడంతో



వినియోగదారులు గంటల తరబడి వేచి ఉండి వెనుతిరిగి వెళ్లాల్సి వస్తోంది.ప్రస్తుతం గృహ వినియోగదారులకు కూడా సక్రమంగా గ్యాస్ సిలిండర్లు అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.ఇది ఇలా ఉండగా.... మరోపక్క హోటల్లు ఇతర వ్యాపారస్తులకు కూడా కమర్షియల్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక రోడ్డు పక్కన తోపుడు బండ్లలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రోజువారి వ్యాపారం చేసుకుంటూ కడుపు నింపుకునే చిరు వ్యాపారులకు గ్యాస్ లభించకపోవడంతో వ్యాపారాలు మానేసి ఇంట్లో కూర్చునే పరిస్థితి నెలకొంది.వీరికి రోజువారి వ్యాపారం రాబడి లేకపోవడంతో జీవనోపాధి కూడా కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఏది ఏమైనాప్పటికీ బయటిదేశాల యుద్ధం ఇక్కడి నిరుపేదల ఆకలికి కారణం అవుతోంది. సామాన్య ప్రజలు, వ్యాపారస్తుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి గ్యాస్ సక్రమంగా సరఫరా అయ్యేలా, అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యువతకు ప్రోత్సాహం ఉంటుంది

---40 ఏళ్లుగా పార్టీలో ఉన్నారు.. మీ కుటుంబాన్ని మర్చిపోము.

--- కేయం బ్రదర్స్ కు హిత, ధైర్య వచనాలు తెలియజేసిన నారా లోకేష్

**అనంతపురం మార్చి 16 సీమ వార్త:** మీరు మా కుటుంబ సభ్యులు... మాతోనే దశాబ్దాలుగా ప్రయాణం కొనసాగిస్తున్నారు... మీ కుటుంబాన్ని మేము మర్చిపోము... మా అండదండలు ఎప్పటికీ ఉంటాయి అంటూ కేయం బ్రదర్స్ అనంత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షద్, అరాఫత్ లకు మంత్రి నారా లోకేష్ అభయ హస్తం అందించారు.... విజయవాడలోని ముఖ్యమంత్రి స్వగృహంలో మంత్రి నారా లోకేష్ తో అనంత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షద్, అరాఫత్ లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు... ఈ సందర్భంగా నారా లోకేష్



తమను ఎంతో ఆప్యాయంగా పలకరించారని కేఎమ్ బ్రదర్స్ ఆనందం వ్యక్తం చేశారు.... యువతకు తెలుగుదేశం పార్టీలో ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని... మిమ్ములను ప్రోత్సహించే బాధ్యత నాదేనని నారా లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు... టిడిపి మైనార్టీల పక్షపాతి అని.. మైనార్టీ యువతను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా యువ నాయకులకు నారా లోకేష్ హామీ ఇచ్చారు... దివంగత జఖీవుల్లా ప్రతి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఏ విధంగా కృషి చేశాడు అనే విషయం ఈ సందర్భంగా లోకేష్ గుర్తు చేసుకున్నారు... తమ నాయకుడు మంత్రి లోకేష్ తో దాదాపు 30 నిమిషాలు గడిపినందుకు కేయం బ్రదర్స్ ఆనందం వ్యక్తం చేశారు...

## అనంత లో అమరజీవి పొట్టి శ్రీరాములు కి నివాళ్లు.

.... పాల్గొన్న...గ్రంథాలయ సంస్థ చైర్మన్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి

**అనంతపురం మార్చి 16 సీమ వార్త:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని గ్రంథాలయ చైర్మన్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని గ్రంథాలయ సంస్థ నందు పొట్టి శ్రీరాములు కి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాయల్ మురళిలి మాట్లాడుతూ భాషా ఆధారిత రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి రాజధాని గడ్డపై ఆయనకు ఘన నివాళిగా 58 అడుగుల ఎత్తైన భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలుగు జాతికి గర్వకారణమని తెలిపారు. శాఖమూరులో 6.8 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అమరజీవి స్మృతివనం ఆయన త్యాగస్ఫూర్తిని తరతరాలకు గుర్తు చేసే చారిత్రాత్మక ప్రదేశంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి త్యాగానికి ప్రతీకగా 58 అడుగుల ఎత్తులో ఈ విగ్రహాన్ని నిర్మించడం విశేషమన్నారు.



## మండలంలో ప్రారంభమైన రైతన్న మీకోసం కార్యక్రమం

**అమరాపురం మార్చి 16 సీమవార్త:** మండలంలో ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో అమరాపురం వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం





ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు అందించిన అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యోజన పథకాల డబ్బుల వివరాలను ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన డ్రిప్ మరియు తుంపర సేద్యం, మల్బరీ, పండ్ల తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం మరియు రైతులకు అందిస్తున్న వ్యవసాయ మరియు పరికరాలు ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా మద్దనకుంట గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా స్థానిక సెరికల్చర్ అసిస్టెంట్ పవిత్ర, టీ.ఐ సి ఆర్ పి ఎస్ .నాగమణి తదితరులు ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేసి వ్యవసాయ శాఖ అందించే కార్యక్రమాలపై వివరించారు. బసవనపల్లిలో సిరికల్చర్ అసిస్టెంట్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. అమరాపురంలో వ్యవసాయ శాఖ ఏఈఓ అమర్నాథ్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాఘవేంద్ర ,ప్రకృతి వ్యవసాయం ఎఫ్ఎమ్టి దేవీరమ్మ, ఐ సి ఆర్ పి లో నాగరాజు, నీలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో జాగ్రత్తలు తీసుకోండి.

**పెనుకొండ మార్చి 16 సీమవార్త:** రైతులు సాగుచేస్తున్న పంటల సాగులో తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి చందన పేర్కొన్నారు.సోమవారం మండలం లోని ఇస్లాపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాబోయే ఖరీఫ్ సీజన్ లో ఎల్నినో కారణంగా వచ్చే వాతవర్ణ మార్పుల దృష్ట్య పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు.కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారి రాంప్రసాద్,మార్కెట్ యార్డ్ సెక్రటరి ఓబులేసు,ఏఈఓ అశోక్, రైతు సేవ కేంద్ర సిబ్బంది ప్రసన్న లక్ష్మీ,కౌన్సిలర్ గీత రైతులు పాల్గొన్నారు.



## మద్దనకుంటలో సమృద్ధిగా నీరు

**అమరాపురం మార్చి 16 సీమవార్త :** మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో త్రాగునీటి కోసం ప్రజల ఇబ్బందులను గుర్తించిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిల చొరవతో స్థానిక టిడిపి నాయకులు మరియు అధికారులు ఆదివారం రాత్రి ప్రత్యేక బోర్ డ్రిల్లింగ్ చేయించారు. ఈ సందర్భంగా సమృద్ధిగా నీరు పడటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య రావడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దనకుంట రఘు, ఈరలింగప్ప, మాజీ సర్పంచ్ శకునప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులకు ఘనంగా సన్మానం



**మడకశిర మార్చి 16 సీమ వార్త :** పట్టణంలోని మారుతీ నగర్ లో సోమవారం నూతనంగా ఎంపికైన రాష్ట్ర బాలుల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని ఘనంగా సన్మానించారు. అగలి మండల కన్వీనర్ తిప్పేస్వామి, ఎంపీపీ కామరాజు, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, పట్టణ కన్వీనర్ నాగరాజు, గుడిబండ ఎంపీటీసీ శశిధర్, కేకే పాల్యం సీనియర్ టిడిపి నాయకుడు వెంకటేష్, కొంకల్లో ఆయకట్టు కమిటీ చైర్మన్ రామాంజనేయులు తదితరులు ఘనంగా సన్మానించారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**లేపాక్షి సీమ వార్త :** లేపాక్షి మండలంలో నాలుగు సెంటర్లలో పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్ష లు ప్రశాంతంగా జరిగాయి. నాలుగు సెంటర్లలో 763 మంది విద్యార్థులకు పరీక్షలు రాయాల్సి ఉండగా.. 755 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని ఎంఈఓ లు నాగరాజు, కుల్లా యప్పలు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు, వైద్య సదుపాయం మౌలిక వసతులు కల్పిం చినట్టు వారు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగింద న్నారు. కేంద్రంలోనూ డిపార్ట్మెంటల్ అధికారి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## వైభవంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**అమరాపురం మార్చి 16 సీమవార్త :** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు సందర్భంగా తహసిల్దార్ లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ మరియు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఎంబి: అశోక్ కుమార్, నాగభూషణ్, అజయ్, కిషోర్, నటరాజ్ ,సత్యనారాయణ, ఉమ్మడిశెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తో పాటు ఆర్యవైశ్య సంఘం తరఫున విశేష పూజలు నిర్వహించి ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం తీసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో మహాత్మా గాంధీ మరియు పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలను అందించడానికి కృషి చేస్తామని అమరాపురం ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా మరియు ఎం బి అశోక్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరాపురం సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్,కనకనపల్లి డీలర్ తిప్పేస్వామి మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**– విద్యార్థినికి అండగా నిలిచిన తొమ్మిదవ తరగతి బాలిక శ్రావణి**



**సోమందేపల్లి మార్చి 16 సీమ వార్త:** మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్ఐ రమేష్ బాబు పాఠశాలల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని జెడ్పీ పాఠశాలలో 240 మంది, క్రీస్తు



జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 290 మంది విద్యార్థులు రాస్తున్నారు. పోలీసులు పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమందేపల్లికి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని బోయ చిరంజీవి కుమార్తె శ్రావణి కంటిచూపు తక్కువగా ఉన్న పదవ తరగతి విద్యార్థిని రాజేశ్వరి తరపున పబ్లిక్ పరీక్షలు వ్రాయడానికి ముందుకు వచ్చింది. నాగినాయన చెరువు గ్రామానికి చెందిన రాజేశ్వరికి సహాయం చేసేందుకు శ్రావణి సిద్ధపడడంతో పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆమెను అభినందించారు. చిన్న వయసులోనే శ్రావణి తన సేవా భావాన్ని చాటుకుంది.

## చౌడేశ్వరి పంచమ జ్యోతులకు ఎస్ఐ కు ఆహ్వానం



**సోమందేపల్లి మార్చి 16 సీమ వార్త :** మండల కేంద్రంలోని తోగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి మాత పంచమ జ్యోతుల మహోత్సవం ఈ నెల 20 తేదీన తెల్లవారుజామున జరగనున్నాయి ఈ సదర్భంగా చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ మాస్టర్ వీవర్ డీసీ ఈశ్వరయ్య ఎస్ఐ రమేష్ బాబును ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్ఐతో మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామంలో జరిగే జ్యోతి మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలి వస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో వేడుకలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సంఘం సభ్యులు బండారు శ్రీనివాసులు, మామిళ్ల శ్రీనివాసులు,బీరే కేశవయ్య, అశ్వర్థ, మంచాల హనుమంతు, దాసరి ప్రకాష్, దాసరి లోకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




**మడకశిర మార్చి 16 సీమ వార్త:** నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు.పొట్టి శ్రీరాములు జయంతి సంధర్భంగా రోళ్ళ తహాశీల్దారు కార్యాలయం నందు పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమములో తహాశీల్దారు కె ఆర్ చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప వీఆర్వోలు లక్ష్మీ నరసింహ, చిరంజీవి, ధనలక్ష్మి సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ రఫిక్ , ఆఫీస్ సిబ్బంది నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత లక్ష్మి సేవలు మరువలేనివి.



**పుట్టపర్తి మార్చి 16 సీమ వార్త:** పుట్టపర్తి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా ఎంతో కాలం నుండి పనిచేస్తూ అందరి మన్నలను పొందిన ఆమె సేవలు మరువలేనివని పుట్టపర్తి సబ్ పోస్ట్ మాస్టర్ వినయ్ విజయ్ పేర్కొన్నారు. పుట్టపర్తి గోకులం హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు సోమవారం 40 సంవత్సరాలు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన వసంత లక్ష్మికి ఆ శాఖ సిబ్బంది, ఇతరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీఎం వినయ్ విజయ్ తపాలా శాఖ సిబ్బంది ,నరసింహమూర్తి, అనిల్ కుమార్, చైతన్య ,అల్లా బకాష్,నాగరాజు, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వసంత లక్ష్మి పుట్టపర్తి బ్రాంచ్ ఆఫీసులో 40 సంవత్సరాలుగా పోస్టుమాస్టర్ గా పనిచేస్తూ అధికారులతో , ప్రజలతో ఎటువంటి విమర్శలకు ,సమస్యలు, తావు లేకుండా ఉన్నంతకాలం అందరి మన్ననలు పొందుతూ, ఎంతో మంది దేశ, విదేశాల నుండి పుట్టపర్తికి వచ్చే సత్య సాయి, భక్తులకు పట్ల ఆమె ఎంతో మంచితనంతో వ్యవహరించి తపాలా శాఖకు ఎంతో మంచి పేరు తెచ్చిందని కొనియాడారు. ఈ సందర్భంగా వసంత లక్ష్మికి తపాల శాఖ సిబ్బంది చైతన్య, జోష్ణ ,భారతి, ప్రత్యేకంగా అభినందించి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఆర్డీ ఏజెంట్లు ఉమాదేవి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపల్లిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు.

**... మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పల్లెలో పర్యటన.**



**గోరంట్ల మార్చి 16 సీమ వార్త:** మల్లాపల్లి పంచాయతీ కేంద్రం లొ రైతన్న మీకోసం అనే కార్యక్రమం లొ భాగంగా పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖిభవ కార్యక్రమం

టిడిపి మండల కన్వీనర్ దీగుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .రైతులు అందరు ఉగాది సందర్బంగా కూటమి ప్రభుత్వం పీఎం కిసాన్ అన్నదాత సుఖిభవ 6 వేలు రూపాయలు వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర జీవి పై అవోపా ఆప్యాయత.

**... పొట్టి శ్రీరాములు జయంతి నాడు సేవా కార్యక్రమాలు అవోపా.**

**.... పొట్టి శ్రీరాములు కు....భారతరత్న ప్రకటించాలి.**




**గోరంట్ల మార్చి 16 సీమ వార్త:** గోరంట్ల పట్టణ అవోపా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయనకు పూలమాల వేసి ఆంధ్ర రాష్ట్రం అవతరించడానికి ఆయన 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంగా గుర్తు చేసుకుంటూ అనంతరం గోరంట్ల పట్టణ సమీపంలో ఉన్న మంజులమ్మ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాపన కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కూటమి ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య పొలిటికల్ నాయకులు సుకుమార్ గుప్తా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా గౌరవ అధ్యక్షులు సుకుమార్ గుప్తా, అధ్యక్షులు శబరీష్, సెక్రటరీ రవితేజ, ట్రెజరర్ ఉపాధ్యాయులు రమేష్, సలహాదారులు రాజేష్ కమిటీ సభ్యులుసుంకు కిష్టయ్య, వెంకటేష్, మురళి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## గోరంట్లలో... ప్రశాంతంగా "పది" పరీక్షలు.

**... పరీక్షల తీరును పర్యవేక్షించిన... విద్యాశాఖ అధికారులు, పోలీసులు.**



**గోరంట్ల మార్చి 16 సీమ వార్త:** గోరంట్ల మండల కేంద్రంలో సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ తీరును విద్యాశాఖ అధికారులు స్థానిక పోలీసుల పర్యవేక్షణలో మొదటిరోజు ప్రశాంతంగా ముగిసాయి.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గోపాల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 885 మంది విద్యార్థులు నాలుగు సెంటర్లలో పరీక్షలు రాయవలసి ఉండగా అందులో సోమవారం జరిగిన మొదటిరోజు పరీక్షలకు ఎనిమిది మంది ఆబ్సెంట్ అయినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణ తీరును ఫ్లయింగ్ స్పాట్ జిలాన్ భాష, మండల విద్యాశాఖ అధికారి గోపాల్, సిఐ శేఖర్ ల ఆధ్వర్యంలో పలు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

## రోడ్డు ప్రమాద బాధితుని పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి



**మడకశిర మార్చి 16 సీమ వార్త:** వైకాపా సీనియర్ నాయకుడు శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, హరే సముద్రం లక్ష్మీనారాయణ, గోపి తదితరులు పరామర్శించారు. రోడ్డు ప్రమాద ఏ విధంగా జరిగిందని విషయాలను శ్రీనివాసన్ ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## రైతన్నా మీ కోసం" కార్యక్రమం

**సోమందేపల్లి మార్చి 16 సీమ వార్త**



మండల కేంద్రంలోని నలగొండరాయణపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి విజయభారతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మార్చి 16 వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం రైతుల అభ్యున్నతికి వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు మార్కెట్‌లో మెరుగైన ధర పొందేందుకు తీసుకొచ్చిన కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు అధికారుల ద్వారా రైతుల ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలివ్వడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అగ్రిటెక్ పరిజ్ఞానం గ్రామస్థాయి రైతులకు చేరవేయడం, పంటల ఎంపిక, నీటి నిర్వహణ, సబ్సిడీలు, మార్కెట్ అవకాశాలు వంటి అంశాలను వివరణ కార్యక్రమంలో ప్రస్తావించారు.రైతన్నా మీ కోసం కార్యక్రమం ప్రధానంగా నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఆధునిక సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు విలువవద్ధకం, ప్రభుత్వ మద్ధతు, హామీలు, పథకాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.అలాగే ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు జీవామృతం ఘన జీవామృతం తయారు చేసే విధానం ,వాటి వాడకం గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ ,రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, మండల కన్వీనర్ వెంకటేష్ ,మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, పట్టణ కన్వీనర్ సూరి, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, వ్యవసాయ సిబ్బంది, మరియు సెరికల్చర్ సిబ్బంది, పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర పంచాయతీ విభాగ ప్రధాన కార్యదర్శిగా సిరివరం ప్రభాకర్ గౌడ్

**– హిందూపురం ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన ప్రభాకర్ గౌడ్**





**లేపాక్షి సీమ వార్త :** లేపాక్షి మండలంలోని శనివారం కు చెందిన ప్రభాకర్ గౌడ్ ను రాష్ట్ర పంచాయతీ విభాగం ప్రధాన కార్య దర్శిగా నియమిం చారు. ఈ మేరకు సోమవారం హిందూపురం వైసిపి కార్యాలయంలో హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా అని తన నియామకానికి కృషిచేసిన దీపికా వేణు రెడ్డిని ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన మాజీ సీఎం జగన్మో హన్ రెడ్డి, హిందూ పురం ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డిలకు నమ్మకాన్ని కొమ్ము చేయకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, వైస్ ఎంపీపీ అంజన్న రెడ్డి, మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అమా నుల్లా, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, పి సుశీల, అధ్యక్షులు రామాంజి కోడిపల్లి రమేష్ రెడ్డి భాస్కర్ రెడ్డి, మైదుగోళం రామాంజి, హెచ్ ఎన్ మూర్తి, పవన్, వైస్సార్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా, ప్రెసిడెంట్ గా జగదీష్, ఉపా ధ్యక్షుడు చలపతి నియామకం




**లేపాక్షి సీమ వార్త :** మానవ హక్కుల సంస్కృతి పర్యా వరణ చైర్మన్ భాస్కర్ నాయుడు ఆధ్వర్యం లో సోమవారం ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా సౌత్ ఇండియా ఆర్టీసీ పీఆర్ఓ జగదీష్ ను, ఉపాధ్యక్షుడిగా చలపతిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జగదీష్ చలపతి మాట్లాడుతూ ప్రతి మనిషికి ముగ్గురు, తల్లులు ఉంటారని వారిలో మొదటి తల్లి 9 నెలలు మూసి, జన్మనిచ్చే అమ్మ తర్వాత అమ్మ భూమి మీదకు రాగానే మన కు శ్వాసని ఇచ్చే ప్రకృ తి మాత అలాగే మనకు ఆహారాన్ని అందించి మనలో రక్షించే మూడో అమ్మాగా భూమాత అని అన్నారు. కాబట్టి ఈ భూమి మీద శ్వాస తీసుకుని అన్నం తినే ప్రతి ఒక్కరు కూడా పర్యావరణ పరిర క్షణలో భాగస్తులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో కృష్ణ గౌడ్, మానవ హక్కుల పరి రక్షణ సమితి సభ్యు లు శంకరప్ప, నంద కుమార్, శివన్న, విద్యుత్ శాఖ విశ్రాంత లైన్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కోర్ట్ రమేష్ పరిషత్ నగర అధ్య క్షుడు నాగరాజు ప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన.



**పుట్టపర్తి మార్చి 16 సీమ వార్త:** స్త్రీలలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా నివారించేందుకు హెచ్ పి వి వ్యాక్షను తప్పనిసరిగా వేయించుకోవాలని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూచించారు. సోమవారం యనమలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్పీవీ వ్యాక్సిన్ పలువురు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య వైద్య సిబ్బంది మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తయి , 15 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలకు " హెచ్.పి.వి. వాక్సిన్ ను ఉచితంగా అందజేస్తున్నామని, దీనివలన భవిష్యత్తులో స్త్రీలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చునని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పలువురు విద్యార్థులకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ ఇంచార్జీ వైద్యాధికారి- డా. యస్.వి.నాగదుర్గాదేవి, సిహెచ్ ఓలు శివరాం, నగేష్, పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అమర జీవికి ఘన నివాళులు...



**అమడగూరు మర్చి 16 సీమ వార్త న్యూస్.. :** అమడగూరు మండలపరిధిలోని లోని లోకోజు పల్లి ప్రాథమిక పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శివశంకర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవేయన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు గారు అన్నారు భాషా ప్రయత్నం ఏర్పాటుకు కారణభూతుడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము అహింస హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు . 58 రోజులు అన్న ఆహారాలు మాని తెలుగుజాతి కోసం తెలుగు మాట్లాడే వారి కోసం ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు . ఈ సందర్భంగా 125 జయంతి సందర్భంగా పాఠశాలలో పిల్లలతోపాటు గ్రామంలోని పెద్దలు అమరజీ పొట్టి శ్రీరాములు కు నివాళులర్పించారు

# నల్లమాడ లో రైతన్న మీ కోసం.

**- ....రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు, తెలుగుదేశం నాయకులు**

**నల్లమోడ మార్చి 16 సీమ వార్త.:** నల్లమాడ మండల కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి పాంప్లెట్స్ పంచుతూ ప్రభుత్వం రైతులకు అందచేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వ్యవసాయ విస్తరణ అధికారి కె.వెంకటరంగచారి ఆధ్వర్యంలో రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు రసాయన మందులు వాడకుండా పకృతి పరంగా దొరికే ఎరువులు వాడి పంటలు పండించే విధానం, వ్యవసాయం ,పశుశాంవార్తకం, ఉద్యాన వన రంగాలపై రైతులు దృష్టి పెట్టాలని లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. ప్రస్తుతం వేసవి కాలం ఉన్నందున అరుతడి పంటలు సాగు చేయాలన్నారు. నీటి విలువ తెలుసుకొని నీటిని వృధా చేయరాదాన్నారు. నీరు నిలువ ఉంచుకొనే మార్గాలు అన్వేషంచాలన్నారు .రైతులు ప్రజల డిమాండ్ చేసే



పంటలు పండించాలన్నారు. జొన్న,సజ్జ ,కూరగాయలు, వాణిజ్య పంటలు సాగు చేయాలన్నారు.భూగర్భ జలాలు పొదుపుగా వాడుకోవాలన్నారు. మంచి ప్రాంతంలో సరైన పంట,ఉత్పత్తి,మార్కెట్ సాకర్యం ఉన్న పంటలు సాగు అవసరం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతులు సాంకేతికతను పెంచుకోవాలని,డ్రోన్లుఉపయోగించి పురుగుమందులు చల్లడం, డ్రోన్ యాప్ ద్వారా పంటలవివరాలు, మార్కెట్ ధరలు, వ్యవసాయయంత్ర సేవ పనిముట్లు పొందటం,చీడ పురుగుల నివారణకు సలహాలు,ఎరువుల స్టాక్ లభ్యత వంటి సాంకేతిక సమాచారం అగ్రిటెక్ ద్వారా పొందాలన్నారు. ఫుడ్ ప్రసాసింగ్ ద్వారా రైతు పండించిన పంటలు ఉత్పత్తులు నిల్వ చేసే సౌకర్యార్థం గిడ్డంగులు నిర్మించుకోవటం ద్వారా పంటలు గిట్టుబాటు ధర వచ్చినప్పుడు అమ్ముకునే విధంగా ఉండాలన్నారు, వీటికి ప్రభుత్వం రాయతీలు కలిపిస్తుందన్నారు. నీరు, విత్తనం,ఎరువులు, యంత్రం పరికరాలు, వ్యవసాయ అనుబంధ శాఖలు ద్వారా వివరించడం.రైతు ఆధారిత నమోదు సంఖ్య, రైతులు రేజిస్ట్రేషన్ చాలా ముఖ్యమన్నారు.సంక్షేమం నుండి సంపద సృష్టించే దిశగా రైతు లు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీఈవో రాధ, హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, రైతన్న మీకోసం రైతులు, మాధవరెడ్డి, వలం క్రిష్టయ్య, జబ్బీర్ భాష ,బాలిరెడ్డి, ఎం నరసింహులు, రవీ నాయక్. రైతులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో నమస్తే పథకం ప్రొఫైలింగ్ క్యాంప్.

**- పారిశుద్ధ్య కార్మికులకు పి పి ఈ కిట్ల పంపిణీ.**

**- పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.**

**- మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**ధర్మవరం మార్చి 16, సీమ వార్త :** ధర్మవరం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నమస్తే పథకం (నమస్తే -- నేషనల్ యాక్షన్ ఫర్ మెకానిస్డ్ శానిటేషన్ ఏకోసిస్టం ) కింద ప్రొఫైలింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పారిశుద్ధ్య కార్మికులకు పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ (పి పి ఈ ) కిట్లను పంపిణీ చేశారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు. ఈ నమస్తే పథకంను కేంద్ర ప్రభుత్వంలోని (మోసజే ) మరియు (మొహువా ) సంయుక్తంగా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు.






ఈ పథకం ద్వారా పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, భద్రత మరియు జీవనోపాధి మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయాల్సి వస్తోందని, అలాంటి పరిస్థితులను నివారించేందుకు మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనులను యంత్రాల ద్వారా నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల భద్రత కోసం రక్షణ పరికరాలు, శిక్షణ, ఆరోగ్య పరీక్షలు, జీవనోపాధి అవకాశాలు వంటి అనేక సదుపాయాలు ఈ పథకం ద్వారా అందిస్తున్నామని వివరించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని, వారి ఆరోగ్యం మరియు భద్రతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ధర్మవరం పట్టణంలో కూడా పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన హిందూ సనాతన ధర్మ రిలే నిరాహార దీక్షలు.

**- ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీతో దీక్షలు విరమణ.: డాక్టర్ వివేక్.**

**ధర్మవరం మార్చి 16, సీమ వార్త:** ధర్మవరం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ముందు భాగాన గత 17 రోజులుగా నిర్వహిస్తున్న హిందూ సనాతన ధర్మ రిలే నిరాహార దీక్షలు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీతో దీక్ష విరమణ చేశామని డాక్టర్ వివేక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశంలో హిందువులకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ పది డిమాండ్లను మంత్రికి వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగిందని తెలిపారు. మా డిమాండ్లను సత్య కుమార్ యాదవ్ పరిశీలించి మొదటి 8 డిమాండ్లను తప్పనిసరిగా పరిష్కరిస్తానని తొందరలో వాటిని అమలుపరుస్తానన్న హామీలు ఇవ్వడం వల్ల దీక్షను విరమించడం జరిగిందని తెలిపారు. తదుపరి డాక్టర్ వివేక్ కు నిమ్మరసం ఇచ్చి





దీక్షను మంత్రి విరమింప చేశారు. మంత్రి మాట్లాడుతూ, మీ డిమాండ్లపై ప్రభుత్వంతో కూలకశంగా చర్చించి తగు చర్యలు చేపట్టడానికి మీ ద్వారా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని యావన్మంది హిందువు బంధువులను కలిసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారు మరోసారి భరోసా ఇస్తూ హామీ ఇచ్చారు. తదుపరి డాక్టర్ వివేక్ తో పాటు దీక్షలో కూర్చున్న వారందరూ కూడా దీక్ష విరమించి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు....



**నంబులపూలకుంట:మార్చి 16 (సీమ వార్త):** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ దేవేంద్ర నాయక్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళాలర్పించారు. పొట్టి శ్రీరాములు అమరహే అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దేవేంద్ర నాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించి అమరజీవిగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం చూపిన గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మార్చి 16న పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి అమరావతిలో ఆయనకు గౌరవంగా 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడం ద్వారా ఆయన త్యాగ నిరతికి తగిన గుర్తింపు ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీధర్ వీఆర్వో రఘు, అనూష, వీఆర్ఏ రూప కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య భరోసా.

**- 52 మందికి రూ.26.66 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన మంత్రి సత్య కుమార్. యాదవ్.**

**ధర్మవరం మార్చి 16, సీమ వార్త ;** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సహాయ





నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న 52 మంది లబ్ధిదారులకు మొత్తం 26,66,373 విలువైన చెక్కులను మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సాధారణ కుటుంబాలకు, ముఖ్యంగా పేద మరియు మధ్య తరగతి వర్గాలకు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో వైద్య ఖర్చులు చాలా పెద్ద భారంగా మారుతాయని తెలిపారు. అటువంటి సందర్భాల్లో ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక బలమైన భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసీల ద్వారా ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు 8.35 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించబడిందని, సోమవారం పంపిణీ చేసిన 26.66 లక్షలతో కలిపి మొత్తం 8.61 కోట్ల సహాయం ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అందించామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు లబ్ధిదారులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు

## సిమెంట్ రోడ్లు నిర్మాణంకోసం భూమి పూజ నిర్వహించిన టిడిపి నాయకులు..,



**తనకల్లు, మర్చి 16 సీమ వార్త న్యూస్.. :** తనకల్లు మండల పరిధిలోని డి టీ పల్లి పంచాయతీ లోని నల్లగుట్లపల్లి లో కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు ఆధ్వర్యం లో సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి అంటే టీడీపీ, టీడీపీ అంటే అభివృద్ధి అని



అన్నారు. గత వై సీపీ ప్రభుత్వం లో రోడ్లు ఎక్కడ చూసిన గుంతలు మయం అని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సంక్షేమం ఒకవైపు, అభివృద్ధి మరోవైపు అంటూ కూటమి ప్రభుత్వం పేదల అభివృద్ధికోసం పరుగులు తీసుందన్నారు. కావున కూటమి ప్రభుత్వం పేదల పార్టీ అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేదల ప్రజలకోసం అనుక్షణం కృషి చేస్తున్నారు అని అన్నారు. ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే కు డి టీ పల్లి పంచాయతీ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తు హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తొట్లి నారాయణ రెడ్డి, కందికట్ల వెంకటేశ్వర్లు, బీద రఘురామ్, మబ్బు అనిల్ రెడ్డి, తెలుగుయువత నాయకులు షేక్ మహబూబ్ బాషా, సుబ్బి రెడ్డి, సుధాకర్, వెంకటరమణ రెడ్డి, మహమ్మద్, నాగేష్ మరియు ఇంజనీర్ అమర్నాథ్ గారు తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు..




పాడి ఆవులకు వైద్య చికిత్సలు చేస్తున్న పశువైద్యాధికారి

**గాండ్లపెంట, మర్చి 16 సీమవార్త...:** మండలంలోని సామచేను బైలు, బయారెడ్డిపల్లి గ్రామాల్లో గాలికుంట వ్యాధి నివారణకు సంబంధిత పశువైద్య అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా 375 ఆవులు, 96 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణకు మండల పశువైద్యాధికారి చెన్నకేశవులు వైద్య చికిత్సలు అందజేశారు. అనంతరం పాడి రైతులకు ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ భావన, వెటర్నరీ సిబ్బంది జగదీష్, గంగాధర్, లక్ష్మిరెడ్డి, బాబాజీ, గౌతమి, సల్మా తదితరు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగముపై అవగాహన కార్యక్రమం.

**ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి.**

**ధర్మవరం మార్చి 16, సీమ వార్త:** ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు 16-3-26 వ తేదీ నాడు ధర్మవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఎన్ . చంద్ర మణి ఆధ్వర్యం లో మాదక ద్రవ్యాల వినియొగము పై అవగాహన కార్యక్రమం నిర్వహించ




బడినది. ఈ కార్యక్రమము లో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలు, నష్టాలు గురించి విద్యార్థులకు వివరించారు. తదుపరి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వినియోగశీ వలన విద్యార్థులకు కలుగే నష్టాలు, చదువుల మీద అశ్రద్ధ, చెడు వ్యసనాలు వాటికి సంబంధించిన చట్టపరమైన చట్టాలు, రిహాబిలేషన్ సెంటర్ ల గురించిన సమాచారం తెలియజేసారు. ఈ కార్యక్రమము లో సీనియర్ లెక్చరర్ కల్యాణి మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

**టి సుండుపల్లె మార్చి 16 సీమ వార్త**

మండల కేంద్రంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 252 మంది విద్యార్థులకు గాను 251 మంది హాజరయ్యారు. ఒకరు గైర్హాజరయ్యారు. అలాగే మడితాడు పంచాయతీ పరిధిలోని గుట్ట కిందరాచపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 222 మంది విద్యార్థులకు గాను 216 మంది విద్యార్థులు హాజరై, 6 మంది గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల కోసం 144 సెక్షన్ అమలు చేసినట్లు సుండుపల్లె ఎస్సై హుస్సేన్ తెలిపారు.

## వైకాపా వర్క్ షాప్ లో పాల్గొన్న ఎస్ ఈ సీ మెంబర్

**మడకశిర మార్చి 16 సీమ వార్త :**తాడేపల్లి లో వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ డిజిటలైజేషన్ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా సోమవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిశీలకులు ఎస్ ఇ సి మెంబర్లు తో కలిసి వర్క్ షాప్



నిర్వహించడం జరిగింది. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి స్టేట్ ఎస్ ఇ సి మెంబర్ గా నియమించినందుకు వైసి గోవర్ధన్ రెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి నీ, చల్ల మధుసూదన్ రెడ్డి నీ, కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి ,రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## లారీని ఢీ కొన్న కారు. :-ఒకరు మృతి.




**పెనుకొండ మార్చి 16సీమవార్త:** కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో గుట్టూరు క్రాస్ ఎన్ హెచ్ 44 రోడ్డు, సుబ్బరాయుడు కళ్యాణమండపం దగ్గరలో అనంతపురం వైపు నుండి పెనుగొండ వైపు పోవు ఏపీ 26 ఎక్స్ 3999 అను లారీ ను వెనుక వైపు నుండి ఒక కారు అతివేగంగా, జాగ్రత్తగా దాని డ్రైవర్ శ్రీనివాసులు నడుపుతూ వచ్చి వెనుక వైపు యాక్సిడెంట్ చేయడం ద్వారా కారు డ్రైవర్ సీట్ పక్కన కూర్చున్న బీజరపు అంజయ్య, వయసు 45 సం.లు, తండ్రి భూచ్చయ్య, సంతాపూర్ గ్రామము కేశంపేట మండలం రంగారెడ్డి జిల్లా తెలంగాణ స్టేట్ మరియు తీవ్ర అను వ్యక్తి తీవ్ర గాయాలై పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రి నందు మరణించడం అయినది మరియు వెనుక వైపు కూర్చున్న వారి బంధువైన శ్రీకాంత్ కు ఎలాంటి గాయములు కాలేదు. ఈ విషయంలో సదరు బీజరపు అంజయ్య, సుమారు 6.00గాావీ గంటలకు ఆక్సిడెంట్ జరగగా 7.00 గంటలకు పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రి నందు మరణించడం అయినది. ఈ విషయంలో తన బంధువైన పొగాకు రాజశేఖర్ రావు, వయసు 38 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ లక్ష్మణరావు, స్వగ్రామము మహారాజ్ గంజ్, దుబ్బులి, హైదరాబాద్ సిటీ, తెలంగాణ స్టేట్ అను అతను కాపురం టు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు రిజిస్ట్రేషన్ ఎస్సై ఎం రాజేష్ దర్యాప్తు చేపట్టారు.

## ఎర్ర చేనుపల్లిలో రైతన్నా మీకోసం..


.రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**గాండ్లపెంట, మార్చి 16 సీమవార్త..:** మండలంలోని ఎర్రచేనుపల్లిలో సోమవారం మండల వ్యవసాయ అధికారులు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మూడో విడత అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను విడుదల చేయడంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏవో షాదాబ్, పశు వైద్యాధికారి చెన్నకేశవులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో... పత్తి చంద్రశేఖర్.




**పుట్టపర్తి మార్చి 16 సీమ వార్త:** ఆంధ్రరాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు కఠిన దీక్ష చేసి, అశువులు బాసిన అమరజీవి, భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు అందించిన నిరుపమాన సేవలను స్మరించుకుంటూ ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు, జనసేన పార్టీ తరపున ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఘన నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మానస నృత్య కళాకేంద్రం ప్రదర్శనలు.




**ధర్మవరం మార్చి 16, సీమ వార్త :** ధర్మవరం పట్టణములోని శివానగర్లో గల టిటిడి కళ్యాణ మండపంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మానస నృత్య కళా కేంద్రం అధ్యక్షురాలు మానస ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మానస నృత్య కళా కేంద్రం గురువు మానస చేసిన నృత్యం అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. అనంతరం నాట్య ప్రదర్శన చూసినవారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంత చిన్నటి వయసులోనే చదువుతోపాటు భారతీయ సంస్కృతిని అలవర్చుకొని ఇతరులకు నేర్పడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలుపుతూ మానసను అభినందించారు. అనంతరం మానస నృత్య కళా కేంద్రం గురువు మానసను మంత్రి సత్య కుమార్ యాదవ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామసుబ్బయ్య, కమిషనర్ వెంకటరమణయ్య, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి
# సత్య కుమార్ యాదవ్ అధికారులతో సమీక్ష.




**ధర్మవరం మార్చి 16, సీమ వార్త;** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ ఆర్ డబ్ల్యూ ఎస్ సత్యసాయి వాటర్ వర్క్స్, పంచాయతీరాజ్ , మున్సిపాలిటీ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపడుతున్న అంశాలని తెలిపారు. పట్టణం , గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సత్యసాయి వాటర్ వర్క్స్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలో సరఫరా అవుతున్న తాగునీటి పరిస్థితిని మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి కొరత రాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో చేపడుతున్న రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, ప్రజా సమస్యలపై అధికారులు స్పందనాత్మకంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ
# శక్తి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు.

- పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో అందరూ నడవాలి.
- వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్,
- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.




**ధర్మవరం మార్చి 16, సీమ వార్త ;** ఆంధ్ర రాష్ట్ర అవతరణ శక్తి పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వారిని ఆదర్శంగా తీసుకోవాలని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కళాజ్యోతి సర్కిల్ వద్దగల వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు అకుంఠిత దీక్షతో 58 రోజులు కటోర నిరాహార దీక్ష సాగించి తన ప్రాణాలను తృణప్రాయంగా తెదించి మనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెచ్చిన గొప్ప మహనీయుడు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి దేవాలయ కమిటీ, మహిళా మండలి, యువజన సంఘం, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రం కోసం ప్రాణత్యాగం
# చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

- పెన్షన్ భవనంలో ఘనంగా జయంతి వేడుకలు



**కళ్యాణదుర్గం, మార్చి 16 సీమవార్త:** తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో అకుంఠిత దీక్షతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని పెన్షన్ భవనంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున అధ్యక్షతన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే సంకల్పంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా పోరాటం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్ర ప్రజలందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భావిత రాలకు చరిత్రపై అవగాహన కల్పించేందు కు యువతకు మార్గదర్శనం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు అన్నపానీయాలు మానుకొని దీక్ష కొనసాగించిన తీరు ఆయన అచంచల సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురైనా వెనుదిరగకుండా రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన ఆయన త్యాగం మరువలేనిదని తెలిపారు. ఆయన పోరాటం ప్రభావంతో తెలుగు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి పెరిగి, ప్రజా ఆందోళనలు ఉధృతం కావడంతో కేంద్ర ప్రభుత్వం భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు నిర్ణయం తీసుకొని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని వక్తలు వివరించారు.ఈ స్మారక కార్యక్రమాన్ని విజయకుమార్ దాతృత్వంతో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ఉపాధ్యాయుడు భగవాన్‌దాస్ ఆలపించిన దేశభక్తి గేయాలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి తదితరులు, పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

## బుల్లెట్ బండెక్కిన "రాజు "..!!

-మొదటిపేజీ తరువాయి



ఎంఎస్ రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సినీ ప్రముఖ హీరో విష్ణు , సినీ నటి హెబ్బా పటేల్, మరియు అనన్య, ప్రముఖ కమెడియన్ రఘు , ఇండియన్ బ్లైండ్ క్రికెట్ కెప్టెన్ దీపిక పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంలో గంజాయి నిర్మూలన మరియు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకుండా ఉండడం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా ఉండాలని ఒక్కసారి డ్రగ్స్ వాడడం వల్ల వాళ్ళ జీవి తకాలం మొత్తం బానిసై ఉండాలి దానివల్ల వాళ్ళ కుటుంబ సభ్యుల మనుగడ కోల్పోవాల్సి వస్తుందని అసాంఘిక కార్యకలాపాలకు యువత మరియు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు, ద్విచక్ర వాహనదారులు అతివేగం మంచిది కాదని ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ వల్ల వారి ప్రాణాలను కాపాడుకోవాల్సి వస్తుందని హెల్మెట్ లేని ప్రయాణం చాలా ప్రమాదమని ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబ భవిష్యత్తు కోల్పోవాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరూ డ్రగ్స్ వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల గురించి మరియు హెల్మెట్ వాడకుండా ఉండడం వల్ల జరిగే ప్రమాదాల గురించి ప్రజలలో పెద్ద ఎత్తున తీసుకొని వెళ్లి రాష్ట్రంలో సత్యసాయి జిల్లా మరియు మడకశిర నియోజకవర్గం ప్రథమ స్థానాల్లో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ నెంబర్ శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు, మార్కెట్ రేట్ చైర్మన్ గురుమూర్తి, పట్టణ మరియు మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు కూటమి నాయకులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అబ్బురపరిచిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య ప్రదర్శన.

- గురువులు దుత్తలూరి బాబు బాలాజీ, రామా లాలిత్య.



**ధర్మవరం మార్చి 16, సీమ వార్త;** ధర్మవరం పట్టణమునకు చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి బృందం చిత్తూరుజిల్లా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో, తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన అన్నమయ్య 523వ వర్థంతి మహోత్సవాలలో భాగంగా, ధర్మవరం శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు దుత్తలూరి బాబుబాలాజీ శిష్యబృందం 15 మంది నృత్య విద్యార్థులచే "కళ్యాణ శ్రీనివాసం" కూచిపూడి నృత్య రూపకాన్ని కన్నుల పండుగగా ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను పొందారు. ఈ నృత్య నాటికలో వేంకటేశ్వర స్వామిగా కుమారి రామ లాలిత్య అన్నమయ్యగా బాబుబాలాజీ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. ఈ సందర్భంగా అన్నమయ్య కళామందిర్ నిర్వాహకులు గురువులను , శిష్యబృందాన్ని సత్కరించారు. ఇటువంటి అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా బాబు బాలాజీ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమాజంలో...మహిళ పాత్ర విలువ కట్టలేనిది..!!

ధర్మవరం, మార్చి 16 సీమ వార్త

ధర్మవరం పట్టణంలోని టీటీడీ కళ్యాణమండపంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు చిలకం మధుసుధన్ రెడ్డి, తో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. మహిళలకు సమాజంలో సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఒక ప్రత్యేకమైన ఘట్టంగా గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ స్వయంగా గర్భిణీలకు ఆశీర్వాదాలు అందిస్తూ, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొంటూ... గర్భధారణ సమయంలో తల్లుల ఆరోగ్యం అత్యంత కీలకమని, ఆరోగ్యకరమైన తల్లి ఉంటేనే ఆరోగ్యకరమైన బిడ్డ జన్మిస్తుంది అని తెలిపారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించడం, నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని ఆయన సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని గర్భిణీలకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ...మన సమాజంలో మహిళల ప్రాధాన్యత ఎంతో గొప్పదని, మహిళల గౌరవం మరియు సాధికారత భారతీయ సంస్కృతిలో వేల ఏళ్లుగా ఉన్న విలువలని పేర్కొన్నారు. ఈ రోజు దేశంలో మహిళలు అత్యున్నత పదవుల్లో సేవలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వంగలపూడి అనిత హోం శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, కేంద్రంలో నిర్మలా సీతారామన్ ఆర్థిక శాఖ మంత్రిగా పలు బడ్జెట్లను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సమర్థంగా ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన రాష్ట్రపతి స్థానాన్ని ఒక గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్ము అలంకరించడం దేశానికి గర్వకారణమని మంత్రి తెలిపారు. అయితే మహిళలను గౌరవించడం ఈ రోజుతో ప్రారంభమైన విషయం కాదని, భారతీయ సంస్కృతిలో పురాణ కాలం నుంచే మహిళలకు అత్యున్నత స్థానం ఉందని మంత్రి వివరించారు. మన ఇంటి పూజా గదిలో లక్ష్మీదేవి, సరస్వతీదేవి, దుర్గామాతలను ఆరాధించడం ద్వారా మనం మహిళలను ఎంత గొప్పగా భావిస్తున్నామో తెలుస్తుందని పేర్కొన్నారు. మన రాజకీయ భాషలో చెప్పాలంటే లక్ష్మీదేవిని సంపదకు



ప్రతీకగా భావిస్తామని, ఆమెను ఆర్థిక శాఖ మంత్రితో పోల్చవచ్చని మంత్రి చెప్పారు. విద్యకు ప్రతీకగా ఉన్న సరస్వతీదేవిని విద్యాశాఖ మంత్రితో పోల్చవచ్చని, ప్రజలను రక్షించే దుర్గామాతను రక్షణ శాఖతో పోల్చవచ్చని ఆయన వివరించారు. అంటే ముఖ్యమైన శాఖలన్నీ పురాణ కాలం నుంచే మహిళల చేతుల్లో ఉన్నాయని మన సంస్కృతి చెబుతోందని మంత్రి తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు పేర్కొంటూ... కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల సాధికారత కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా ఇటీవల మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించడం మహిళా సాధికారతకు చారిత్రాత్మక అడుగని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లోనే కాకుండా భవిష్యత్తులో అసెంబ్లీలు, పార్లమెంట్‌లలో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా అవతరించే అవకాశం కలిగిందని మంత్రి వివరించారు. మహిళలకు బాధ్యతలు ఇస్తే వారు అత్యంత సమర్థంగా పని చేస్తారని దేశ నాయకత్వానికి ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమని ఆయన తెలిపారు. మహిళలను కేవలం పొగడటం మాత్రమే కాకుండా వారికి గౌరవం, రక్షణ, అవకాశాలు కల్పించడం సమాజ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. మహిళలపై లైంగిక దాడులు, హింస వంటి ఘటనలు పూర్తిగా తగ్గాలని, ఇటువంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. అదే సమయంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధాన మంత్రి ముద్రా యోజన, సుకన్య సమృద్ధి యోజన, బేటీ బచావో బేటీ పఢావో, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మహిళలు లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కూడా మహిళల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం, అనీమియా నివారణ చర్యలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు తన వ్యక్తిగత అనుభవాన్ని కూడా పంచుకున్నారు. చిన్నప్పుడు తన తల్లి క్యాన్సర్ వ్యాధి కారణంగా మరణించారని, తరువాత తనను పెంచిన అక్కకు కూడా బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చిన అనుభవం తనను ఎంతో కలచివేసిందని తెలిపారు. ఆ అనుభవాలే తనను ఆరోగ్య రంగంలో ప్రత్యేకంగా క్యాన్సర్ నిరోధక చర్యలపై దృష్టి పెట్టేలా చేశాయని మంత్రి చెప్పారు. ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను ప్రారంభించడం తన ముఖ్య నిర్ణయాల్లో ఒకటని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉచిత పరీక్షల ద్వారా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే క్యాన్సర్ చికిత్స కోసం రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వివరించారు. అదే విధంగా రాష్ట్రంలో సమగ్ర క్యాన్సర్ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసే పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కర్నూలు, కడప, విశాఖపట్నం, ఒంగోలు, అనంతపురం, కాకినాడ వంటి ప్రాంతాల్లో ఆధునిక సదుపాయాలతో క్యాన్సర్ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. మహిళల ఆరోగ్యం, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం మరియు భద్రత -- ఈ నాలుగు అంశాలు కలిసి నిజమైన మహిళా సాధికారతకు దారి తీస్తాయని మంత్రి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని ఒకరోజు మాత్రమే జరుపుకోవడం కాకుండా ప్రతి రోజూ మహిళలను గౌరవించే సంస్కృతి మనలో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మనం చూపే గౌరవం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమిబీజేపీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నాబార్డ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**వనపర్తి :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో నాబార్డ్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మంజుల అధ్యక్షతన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ, పారిశ్రామిక, వ్యాపార,ఉద్యోగ, అన్ని రంగాలలో రాణిస్తూ మెరుగైన ప్రతిభ కనబరుస్తున్నారని వారిని కొనియాడుతూ చట్టసభలలో కూడా మహిళలు రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ హాజీరా బేగం మాట్లాడుతూ మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తూ ఉద్యమిత్వ లక్షణాలను కలిగి ఉండి స్వయం సమృద్ధిని సాధించి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరడం జరిగింది. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఈ సృష్టిలో సాధించ లేనిది ఏదీ లేదని దేనినైనా సాధించే శక్తి మరియు సామర్థ్యాలు మహిళల సొంతమని, మహిళలు శక్తి స్వరూపిణి అని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఎక్కడైతే స్త్రీలు పూజించబడతారు అక్కడ దేవతలు కొలువై ఉంటారని తెలియజేస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవభావంతో ఉండాలని వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. వక్తల ప్రసంగం అనంతరం సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలు చిన్నమ్మ తామస్, హాజీరా బేగం,ఎఅఆూ సుధా, గ్రామ మహిళా సర్పంచ్ మంజుల మహిళా రైతులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ,20 మంది గ్రామ మహిళా సంఘం సభ్యులకు నాబార్డ్ అధికారులు శాలువా కప్పి సన్మానించారు మరియు వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ




అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, నా బర్డ్ మహబూబ్నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి, అఆఖూ హాజీరా బేగం, ఎఅఆూ సుధా, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది,రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ పాల్గొన్నారు

# నికార్సైన హిందువులు మొదటి నుంచి కూడా దళిత సమాజమే

**హైదరాబాద్ :** నికార్సైన హిందువులు, నిజంగా ధర్మాన్ని పాటించే వారు ఎవరు అంటే, మొదటి నుంచి కూడా దళిత సమాజమే ముందుంటుందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వారి కుటుంబ సంప్రదాయాలు, పూజా విధానాలు, గ్రామీణ సంస్కృతి పల్లెల్లో పోచమ్మ, మైసమ్మ నుంచి మొదలుకొని ప్రతి ఆరాధనలో దళితుల పాత్ర ఎంతో గౌరవనీయంగా ఉంటుంది. బ్రాహ్మణులను గౌరవించడం గానీ, సమాజంలోని ఇతర వర్గాలను గౌరవించడం గానీ.. సమాజంతో కలిసిమెలిసి జీవించే స్వభావం దళితులదేన న్నారు. అలాంటి దళిత సమాజంలో పుట్టిన వ్యక్తిగా చెప్పు కుంటూ, ఈరోజు కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రవర్తిస్తున్న తీరు పూర్తిగా అసహజంగా కనిపిస్తోంది. మంత్రి పదవి రాలేదనే అసంతృప్తి, ముఖ్యంగా అడ్లూరి లక్ష్మణ్ గారికి మంత్రి పదవి రావడంతో సామేల్ కునన అసంతృప్తి కారణంగా, ప్రభుత్వం పట్ల, హిందూ సమాజం పట్ల, కాంగ్రెస్ వేదికలనే ఉపయోగించుకొని అసహనం వ్యక్తం చేస్తున్నట్టుగా అనిపిస్తోందన్నారు. మాదిగ సమాజానికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్‌లో కొందరు ఎమ్మెల్యేలు కలిసి డిమాండ్ చేసిన విషయం వాస్తవమే. అయితే పార్టీ ప్రాధాన్యతల ప్రకారం లక్ష్మణ్ కుమార్ మంత్రి పదవి ఇచ్చిన తర్వాత నుంచి సామేల్ గారి వ్యవహార శైలి గమనిస్తే, అది ఒక రాజకీయ నాయకుడి సమతుల్యత కంటే వ్యక్తిగత అసంతృప్తి ఆధారంగా నడుస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రతి సందర్భంలో హిందూ సమాజం పట్ల, వేదికపై ఉన్న నాయకుల పట్ల నర్మగర్భ వ్యాఖ్యలు చేయడం ఆయన అలవాటుగా మారింది. ఇటీవల కబ్బంపల్లి సత్యనారాయణ గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కూడా మరో దళిత నాయకుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో అవసరం లేని వ్యాఖ్యలు చేయడం సమాజం మొత్తం గమనించిందని తెలిపారు. ఆయన వ్యాఖ్యలపై సమాజంలో తీవ్ర అసంతృప్తి ఉంది. తన నియోజకవర్గ ప్రజలే భవిష్యత్తులో సరైన బుద్ధి చెబుతారని అక్కడి ప్రజల్లో చర్చ జరుగుతోంది. అదే ప్రాంతం నుంచి వచ్చిన కొందరు నాయకులు కూడా ఇలాంటి అసహనంతో మాట్లాడటం దురదృష్టకరం. ఒకరికి ఎమ్మెల్యే టికెట్ రాలేదని, ఇంకొకరికి మంత్రి పదవి రాలేదని, ఆ అసంతృప్తిని బిజెపి మీద గానీ, హిందుత్వం మీద గానీ, బ్రాహ్మణ సమాజం మీద గానీ చూపించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచిన దళిత ఎమ్మెల్యేలు ముందు తమ సమాజానికి ఇచ్చిన హామీల గురించి మాట్లాడాలి. రాష్ట్రవ్యాప్తంగా దళితుల కోసం తీసుకున్న దరఖాస్తులు, ప్రకటించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయం, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు.. ఇవన్నీ ఏ దశలో ఉన్నాయి? దరఖాస్తులు కలెక్టరేట్లలో పేరుకుపోయాయి కానీ లబ్ధిదారులకు సహాయం అందడం లేదు. బడ్జెట్‌లో దళితుల కోసం కేటాయించిన నిధులు ఎక్కడ వినియోగమవు తున్నాయి? ఎందుకు ఖర్చు కాకుండా సరెండర్ అవుతున్నాయి? రాబోయే

## "కాషాయం" పై... ఏంటి ఈ "కసాయి" తనం..!!

-మొదటిపేజీ తరువాయి

మల్లాపల్లి పంచాయతీ కేంద్రంలో సోమవారం కూటమి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వేసిన ఫ్లెక్సీ పై నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడాన్ని గమనించిన బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు తదితరులు ఆ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లుగా పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ఆనవాయితీనని అయితే కొందరి తెలుగుదేశం పార్టీ నాయకుల నిర్లక్ష్యం కారణంగా ప్రోటోకాల్ వివాదం ముదురుతోందని తెలిపారు. ముఖ్యంగా వాటితో కూటం ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గోరంట్ల కోట్లాది రూపాయలు వర్కులు జరుగుతున్న ఏనాడు బిజెపి శ్రేణులకు ఒక్క వర్క్ కూడా ఇవ్వలేదని, అధికారికంగా సమావేశాలు ఏర్పాటు చేస్తే ఎక్కడో ఒక మూలన కుర్చీ ఇస్తున్నారని , మరోవైపు ప్రభుత్వ కార్యాలయంలో సైతం అధికారులు చిన్నచూపు చూస్తున్నారని ఇదేనా సమన్యాయం అంటే అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గోరంట్ల ఇలాగే కొనసాగితే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లక తప్పదని పేర్కొన్నారు.

## ఈనెల 30వ తేదీ వరకు

## తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

### 20న రాష్ట్ర బడ్జెట్.. బీఏసీ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ , శాసన మండలి బడ్జెట్ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ మేరకు సోమవారం స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 31 వరకు నిర్వహించాలని బీఆర్ఎస్ సభ్యులు కోరగా సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కాగా సోమవారం తొలిరోజు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం సమావేశం రేపటికి వాయిదా పడింది. ఈనెల 17,18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, 19న ఉగాది పండుగ సందర్భంగా ఉభయ సభలకు సెలవును ప్రకటించారు. 20న ప్రారంభమయ్యే సమావేశాల్లో అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మండలిలో శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 21న రంజాన్, 22న ఆదివారం సందర్భంగా ఉభయ సభలకు విరామం, 23 నుంచి సమావేశాలు కొనసాగనున్నాయి. అయితే బీఆర్ఎస్ కోరిక మేరకు ఆదివారం కూడా సమావేశం ఉంటుందని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు.

## బాధిత రైతులకు ప్రభుత్వపరంగా

## అన్ని విధాలుగా అండగా ఉంటాం

**సిద్దిపేట :** రింగ్ రోడ్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామనిజిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారుసోమవారం గజ్వేల్ సమీకృత కార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో రీజనల్ రింగ్ రోడ్డు వలన భూమి కోల్పోతున్న జగదేవ్ పూర్ మండలం చెబర్తి, అల్రాజీపేట, పిర్లపల్లి, ఇటిక్యాల గ్రామాల రైతులతో ఆర్బిటరేషన్ ప్రక్రియ గూర్చి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్డు వెళ్తున్నందున ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి ఒప్పుకోవడం శుభపరిణామం. మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ నిర్మల తదితరులు ఉన్నారు.

## నందిని సిధారెడ్డికి

## కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

### అభినందనలు తెలియచేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ 2025 పురస్కారం లభించడం పట్ల, సిధారెడ్డి కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిన కవి నందిని సిధారెడ్డి గారు రాసిన "అనిమేష" కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం దక్కడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. సిధారెడ్డి కరోనా మహమ్మారి కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను చిత్రీకరించడంవల్ల తనకు సమాజంపట్ల ఉన్న నిబద్ధతను, అలాగే తనలోనున్న ఆర్ద్రతను తెలియజేస్తుందని, వారు గొప్ప మానవతావాదని అన్నారు. సిధారెడ్డి గారి సుదీర్ఘ సాహిత్య కృషికి లభించిన గౌరవమని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో అక్షరాన్ని ఆయుధంగా మలిచి ప్రజల్లో చైతన్యం నింపడంలో వారు పోషించిన పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆధునిక తెలుగు కవిత్వంలో నందిని సిధారెడ్డి ఎన్నో పరిశోధనాత్మక రచనలతో సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం దక్కడం వారి సాహిత్య ప్రస్థానానికి దక్కిన గౌరవంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సాహితీ రంగంలో సిధారెడ్డి గారు మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ

## అవార్డు రావడం తెలంగాణకే గర్వకారణం

### – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ :** ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు మరియు తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డి కి తన తరఫున మరియు పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. నందిని సిధారెడ్డి ఆధునిక తెలుగు కవిత్వంలో ఎన్నో పరిశోధనలు చేసి, తన అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని కేటీఆర్ పేర్కొన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన ఆయన కృషి మరువలేనిదన్నారు.

ముఖ్యంగా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తివంతమైన పాటలతో చాటుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఒక గొప్ప ఊపునిచ్చిన ప్రజా కవిగా ఆయనను అభివర్ణించారు. సాహిత్య రంగంలో అత్యున్నత పురస్కారమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సిధారెడ్డి గెలుచుకోవడం వారి సాహిత్య ప్రస్థానానికి దక్కిన గొప్ప గౌరవమని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ఆయనకు ఈ పురస్కారం దక్కడం సముచితమని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై

## ప్రత్యేక దృష్టి పెట్టండి

**కరీంనగర్ :** సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుంచి ప్రజావాణికి వచ్చి విన్నవించే బాధితులకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. బాధితులు చెప్పిన సమస్యలను ఆలకించారు. వెంటనే పరిష్కారం అయ్యే దరఖాస్తులపై సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమయం తీసుకునే దరఖాస్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. దరఖాస్తులను ఓపిగ్గా పరిశీలిస్తూ సమస్యలు ఆలకిస్తూ బాధితుల్లో జిల్లా కలెక్టర్ భరోసా నింపారు. వృద్ధులు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ స్వయంగా వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి